వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 182 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|

# ఘనంగా క్రిస్మ స్ వేడుకలు




**హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ**

శాంతి సంపూర్ణ సువార్త సంఘం ఆర్ కె నగర్ తట్టి అన్నారంలో 21.12.2024 శనివారం రోజున 11 గంటలకు మన స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కుమారుడైన అభిలాష్ రెడ్డి గారు ఆర్ కె నగర్ కు వచ్చి శాంతి సంపూర్ణ సువార్త సంఘం యొక్క క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపినారు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాము అంతేకాకుండా ఈ కార్యక్రమమునకు పెద్ద అంబర్పేట చైర్మన్ రాజుగారు మరియు వైస్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి గారు మరియు పెద్ద అంబర్పేట్ టౌన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి గారు మరియు ఇతర సభ్యులు మరియు తెలంగాణ లీగల్ సెల్ స్టేట్ జనరల్ సెక్రటరీ గారు రోహిన్ గారు మరియు రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ సుధారాణి గారు మరియు హైకోర్టు అడ్వకేట్ లీగల్ సెల్ కో కన్వీనర్ ఏజస్ గారు మరియు తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది తెలంగాణ లీగల్ సెల్ కో కన్వీనర్ గారు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జిగారు మరియు ఈ కార్యక్రమంలో ఆర్.కె.నగర్ వాసులు మరియు కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు ఈ కార్యక్రమానికి అందరూ వచ్చి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ఇందులో అభిషేక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని సంతోషిస్తున్నాము. పాస్టర్ గారు మరియు పాస్టర్ అమ్మ గారు వారి యొక్క ఆశీస్సులతో రామకృష్ణ పాస్టర్ గారితో ఈ కార్యక్రమం జరిగింది. మోమిన్ రోషన్ జమీర్, అడ్వకేట్, స్టేట్ జనరల్ సెక్రటరీ మరియు ఇంచార్జ్ సోషల్ మీడియా, లీగల్ సెల్ (చట్ట, మానవ హక్కులు మరియు ఆర్టీఐ విభాగం), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఈ. దేవ గౌడ్ గారు (స్టేట్ వైస్ చైర్మన్), మహేందర్ ప్రజాపతి గారు (రిటైర్డ్ జడ్జి), అమరేందర్ ప్రజాపతి గారు (కన్వీనర్), సుధ రాణి గారు (వైస్ చైర్మన్, ఆర్.ఆర్ జిల్లా), ఐజాజ్ సాహెబ్ మరియు ఇతర లీగల్ సెల్-టీపీసీసీ సభ్యులతో కలిసి 2024 డిసెంబర్ 21న రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్, ఆర్.కె. నగర్‌లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.














తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 182 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | డిసెంబర్ 2024 | వెల : రూ 10/-



## అందరికీ రైతు భరోసా ఇవ్వాల్సిందే..


- కోతలు పెట్టి భూమితో ఉన్న అనుబంధాన్ని తుంచేస్తారా?

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ విధానం చూస్తుంటే రైతు భరోసాకు కోతలు పెట్టే సూచనలు కనిపిస్తున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తిని పెంచేందుకు అందరికీ రైతు భరోసా -మిగతా 3 లో

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు





రాళ్ల, గుట్టలకూ రైతుభరోసా ఇద్దామా?

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు
- ప్రతిపక్షనేత అసెంబ్లీకి వస్తే కడిగేద్దామనే ఉన్నాం
- 80వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో 'కాళేశ్వరం' కట్టారు
- రూ. 22వేల కోట్లను ఇలాగే అనర్హులకు కట్టబెట్టారు
- చట్టం ముందు నిలబెడతాం
- అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

-హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై ఆపార్టీ నేతలు సిగ్గుపడాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తొమ్మిదిన్నరేండ్ల ఆపార్టీ-మిగతా 3 లో




## సంబంధాల బలోపేతమే లక్ష్యం

- కువైట్ పర్యటనలో ప్రధాని మోడీ

కువైట్

భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శనివారం కువైట్ చేరుకున్నారు. 1981లో ప్రధానిగా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ కువైట్‌ని సందర్శించారు. 2009లో భారత ఉప రాష్ట్రపతి -మిగతా 3 లో



## బీమాపై జిఎస్‌టి తగ్గింపు వాయిదా

- సెకండ్‌హ్యాండ్ కార్లపై 18 శాతం పన్ను
- జిఎస్‌టి కౌన్సిల్‌లో నిర్ణయం
- పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్నులు

న్యూఢిల్లీ

జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపు అంశాన్ని జిఎస్‌టి కౌన్సిల్ వాయిదా వేసింది. శనివారం జైసల్మేర్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన -మిగతా 3 లో

## అభిమానుల కోసం ఎంత దూరమైనా వెళ్తా



- నాకు మానవత్వం లేదనడం సరికాదు
- రోడ్ షో చేయలేదు..
- ఏ పోలీస్ అధికారీ నాకు చెప్పలేదు..
- థియేటర్ నాకు దేవాలయంలాంటిది
- అభిమానుల కోసం ఎంత దూరమైనా వెళ్తా
- నాకూ ఆ వయస్సున్న కొడుకు ఉన్నాడు.. నేనూ బాధపడుతున్నా
- నా వ్యక్తిత్వాన్ని కించపరచడం బాధగా ఉంది.
- నూటికి నూరు శాతం అన్నీ తప్పుడు ఆరోపణలే.. సినీ నటుడు అల్లు అర్జున్

హైదరాబాద్

నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా చేస్తున్న ఆరోపణలను మనసుకి తీసుకోలేకపోతున్నాను' -మిగతా 3 లో



## భూభారతి కాదు భూహారతి

తెలంగాణ రైతుకు రక్షణ కవచం ధరణి : మండలిలో కవిత

హైదరాబాద్

భూభారతి బిల్లుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూములకు భూహారతి పాడుతుందని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ రైతులకు రక్షణ కవచంగా ధరణి ఉందనీ, దాన్ని రద్దు చేయడం వల్ల రైతులు -మిగతా 3 లో



## శాసనసభ నిర్ణయం మేరకే 'రైతు భరోసా'

పంట సాయంపై సలహాలు, సూచనలు ఇవ్వండి

కోతలు విధిస్తామని తాము చెప్పలేదు

'రైతు భరోసా' పై స్వల్పకాలిక చర్చలో మంత్రి తుమ్మల

-హైదరాబాద్

పంట పెట్టుబడి సాయం అందించే విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ్యులను కోరారు. 'రైతు భరోసా'లో కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు విధిస్తున్నట్టు -మిగతా 3 లో



## 25, 26 తేదీల్లో రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి పర్యటన

- పోలీసు శాఖ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలి
- ఉన్నత స్థాయి అధికారులతో సీఎస్ సమీక్ష

-హైదరాబాద్

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ నెల 25,26న రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపరాష్ట్రపతి తన పర్యటనలో భాగంగా 25న మెదక్ జిల్లా కొడిపల్లి మండలం తునికి ఐసీఏఆర్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారనీ, అక్కడే సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న -మిగతా 3 లో

## సంపాదకీయం

# కేటీఆర్‌కు చెక్ పెట్టేందుకు హరీశ్‌ను వాడుకుంటున్నారా?

సిఎం రేవంత్ రెడ్డి కేటీఆర్- హరీశ్‌రావు మధ్య చీలిక తెచ్చే ఆట మొదలు పెట్టారా? హరీశ్ రావుతోనే కేటీఆర్‌కు చెక్ పెట్టే ప్లాన్ వేస్తున్నారా? అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దేనికి సంకేతం? హరీశ్‌రావు కోరిక మేరకే ఒఆర్ఆర్ లీజ్ టెండర్ల విచారణ జరిపిస్తున్నారా.? రేవంత్ వాఖ్యల వెనుక వ్యూహం అదేనంటూ పొలిటికల్ సర్కిల్స్‌లో పుకార్లు చక్కర్లు కొడుతోంది.. ఏడాది క్రితం వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు అష్టకష్టాలను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం, ఆ తర్వాత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలు.. వరుస ఎదురుదెబ్బలతో గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు కేసులు, విచారణలు కూడా విరుచుకుపడుతున్నాయి. గులాబీ బాస్ కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న కారు స్టీరింగ్‌ను కేటీఆర్ తన చేతుల్లోకి తీసుకున్నారు. ఇంతలో ఈ-కారు రేస్ కేసు స్పీడ్ బ్రేకర్‌లా అడ్డొచ్చిపడింది. ఈ-కారు రేసును మించిన వేగంతో కేసు దర్యాప్తు మొదలైంది.. కేటీఆర్‌ను ఎ-1 గా చేర్చి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసింది ఏసీబీ. మరోవైపు ఈడీ కూడా రంగంలోకి దిగి వివరాలు ఇవ్వాలంటూ ఏసీబీకి లేఖ పంపించింది. ఈ పరిణామాలు చూస్తుంటే.. ఏ క్షణంలోనైనా కేటీఆర్ అరెస్ట్ కావచ్చనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఓ వైపు ఈ-కారు రేస్ కేసు రైజింగ్‌లో ఉన్న టైమ్‌లో హఠాత్తుగా ఔటర్‌రింగ్ రోడ్డు లీజు టెండర్ల అంశం తెరపైకి రావడంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఔటర్ రింగ్ రోడ్డును గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 7వేల కోట్ల రూపాయలకు ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై విచారణ జరిపిస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడంతో ఇది ఎక్కడికీ దారితీస్తోందోనన్న చర్చ జరుగుతోంది. ఒ.ఆర్.ఆర్ లీజ్ టెండర్లపై విచారణ జరిపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి పదే పదే హరీశ్‌రావు పేరును ప్రస్తావించడమే బిగ్ డిబేట్ పాయింట్‌గా మారింది. హరీశ్‌రావు కోరిక మేరకే ఒ.ఆర్.ఆర్ టెండర్లపై సిట్ విచారణ జరిపిస్తామని నొక్కి మరీ చెప్పడం వెనుక రేవంత రెడ్డి ఆంతర్యమేంటనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది.. ఓఆర్ఆర్ లీజుపై అభ్యంతరాలుంటే.. రద్దు చేయండని హరీశ్‌రావు కామెంట్ చేస్తే.. హరీశ్‌రావు కోరిక మేరకు విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పడంలో ఏదో స్టాటజ్రీ ఉందనే అనుమానాలు బీఆర్ఎస్ కేడర్‌ను వెంటాడుతున్నాయి. సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యల్ని రాజకీయ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయట. తెలంగాణలో కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తామని.. కేసీఆర్‌ను రాజకీయంగా మర్చిపోయేలా చేస్తామని రేవంత్ రెడ్డి చాలాసార్లు అన్నారు. హరీశ్‌రావును వాడుకొనే కేటీఆర్‌కు చెక్ పెడతామని హింట్ కూడా ఇచ్చారు. ఇప్పుడు హరీశ్‌రావు కోరిక మేరకే అని అనడంతో.. అప్పటి రేవంత్ మాటల్ని రివైండ్ చేసుకుంటున్నారట. చెప్పినట్టే.. హరీశ్‌రావును వాడుకొని రేవంత్ తన పొలిటికల్ గేమ్ స్టార్ట్ చేశారనే చర్చ ఊపందుకుంది. బావ-బావమరుదులకు మధ్య మనస్పర్ధలు సృష్టించే రాజకీయ చదరంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు లీజ్ టెండర్లు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో జరిగాయి. అప్పుడు కూడా మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. కాబట్టి ఒ.ఆర్.ఆర్ టెండర్ల తీగ లాగితే.. అది మళ్లీ కేటీఆర్‌కే ఉచ్చులా బిగుసుకునేలా చేస్తుందని టాక్.

**పాక్ కంటే బంగ్లాలోనే హిందువులపై ఎక్కువ హింస**

బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో హిందువులు, మైనారిటీ వర్గాలపై ఇటీవల దాడులు పెరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా షేక్ హసీనా ప్రభుత్వం పతనం తర్వాత వీటి సంఖ్య భారీగా చోటు చేసుకుంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి ఈ ఒక్క ఏడాదిలోనే 2200 కేసులు నమోదైనట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది. పాకిస్థాన్ లోనూ ఈ ఏడాది 112 కేసులు రికార్డయ్యాయని రాజ్యసభకు సమాచారం ఇచ్చింది. 'హింసాత్మక ఘటనలను భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. వీటిపై మన ఆందోళనను బంగ్లా ప్రభుత్వానికి వ్యక్తం చేశాం. హిందువులు, ఇతర మైనారిటీలకు భద్రత కల్పించేందుకు బంగ్లాదేశ్ అవసరమైన చర్యలన్నీ తీసుకుంటుందని ఆశిస్తున్నాం' అని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. దౌత్యమార్గాల ద్వారా ఆయా ప్రభుత్వాలతో తమ ఆందోళన తెలియజేశామని.. ఇటీవల బంగ్లాలో పర్యటించిన విదేశాంగ కార్యదర్శి కూడా ఇదే విషయాన్ని ఉద్ఘాటించారని పేర్కొంది. అటు మతపరమైన హింస, మైనారిటీ వర్గాలపై దాడులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌కు కూడా విజ్ఞప్తి చేసినట్లు భారత విదేశాంగ వెల్లడించింది. అక్కడి మైనారిటీలపై జరుగుతున్న దారుణాల గురించి అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ తీరును ఎండగడుతూనే ఉన్నామని తెలిపింది. విదేశాంగ నివేదిక ప్రకారం.. హిందువులపై హింసాత్మక ఘటనలకు సంబంధించి బంగ్లాదేశ్‌లో 2022లో 47, 2023లో 302కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 8నాటికి ఏకంగా 2200 కేసులు రికార్డయ్యాయి. పాకిస్థాన్‌లో 2022లో 241 కేసులు, 2023లో 103, 2024లో 112 ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు దేశాలు మినహా మరే పొరుగు దేశంలో హిందువులపై హింసాత్మక దాడులు నమోదు కాలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు భారత్‌లోని కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోవాలంటూ బంగ్లాదేశ్‌లో కొందరు చేస్తున్న వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. బహిరంగ వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. పొరుగుదేశ ప్రజలు, అక్కడి తాత్కాలిక ప్రభుత్వంతో సంబంధాలను పెంపొందించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నప్పటికీ.. బంగ్లా వైపు నుంచి ఈ తరహా చర్యలు నిరాశ కలిగిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది.


# జమిలితో కొత్త ఎన్నికల వ్యవస్థ




దేశమంతా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎట్టకేలకు ఈ ప్రక్రియలో ఒక ముందడుగు వేసింది. డిసెంబర్ 17న జమిలి ఎన్నికలకు సంబంధించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు - 2024, కేంద్రపాలిత చట్ట సవరణ బిల్లు -2024 అనే రెండు ముసాయిదా బిల్లులను లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రధాని మోదీ సూచన మేరకు ఈ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి నివేదించనున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ స్పష్టం చేశారు. దీని ద్వారా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశాలు కల్పించినట్టు అవుతుందనే భావన కేంద్ర ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందరూ ఊహించినట్లుగానే ఈ బిల్లులు రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉన్నాయంటూ ప్రతిపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ప్రభుత్వం మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. ఇవి రాజ్యాంగ మూల స్వరూపానికి, సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి భంగం కలిగించవని పేర్కొంది. ఈ సవరణల ద్వారా రాష్ట్రాల అధికారాలను తగ్గించడం లేదా లాగేసుకోవడం జరగదని స్పష్టం చేసింది. జమిలి ఎన్నికలు దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. రాజ్యాంగ సవరణలు కూడా చేయాలి కాబట్టి దీనిపై పార్లమెంట్‌లో కూడా పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకేసారి ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉంటుంది కానీ, ప్రాంతీయ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉండదనే భయంతో ఈ జమిలి ఎన్నికల విధానాన్ని సహజంగానే కొన్ని పార్టీలు వ్యతిరేకిస్తాయి. అందులోనూ మన దేశంలో ఏ విధానం పైనైనా విభేదాలు తలెత్తగానే పార్టీలు ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించే బదులు త్వరపడి ఏకపక్ష నిర్ణయానికి వచ్చేస్తాయి. కీలకమైన అంశాలపై సామరస్య వాతావరణంలో చర్చ జరగడం చాలా అరుదవుతోంది. ప్రత్యర్థుల భావాలను సానుభూతితో అర్థం చేసుకునే ప్రయత్నం గానీ, తమ వాదనను సాక్ష్యాధారాలతో హేతుబద్ధంగా వివరించి ఎక్కువమందిని తమ మార్గం వైపు ఆకర్షింపజేసుకునే ప్రయత్నం గానీ మన సమాజంలో కొరవడుతున్నాయి. దేశమంతా ఒకేసారి ఎన్నికలు అనేది మొత్తం దేశాన్ని ప్రభావితం చేసే అంశం కాబట్టి పార్లమెంట్‌లో పూర్తిస్థాయిలో చర్చ జరగాలి. కేవలం జమిలి ఎన్నికల నిర్వహణ ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే అయితే అది వృథా ప్రయాసే అవుతుంది. ఈ విధానంపై ఇప్పుడు సర్వత్రా కనిపిస్తున్న ఆసక్తిని మన ఎన్నికల వ్యవస్థను మెరుగుపరిచే సదవకాశంగా వినియోగించుకోవడం అవసరం. ఎన్నికల సంస్కరణలు అనగానే నేర చరితులు, పార్టీల విరాళాలు, సంపన్న అభ్యర్థులు, నల్ల డబ్బుతో ప్రచారం, ఓట్ల కొనుగోలు తదితర అంశాలన్నీ ప్రస్తావనకు వస్తాయి. తరచి చూస్తే ఇవన్నీ ఒకే సంక్షోభానికి బహురూపాలు. ఒకే రోగానికున్న రకరకాల లక్షణాలు అని కూడా చెప్పుకోవచ్చు. నేతలు వ్యక్తిగతంగా అవినీతి చేసినా, పార్టీ గెలుపు కోసం చేసినా ప్రజలకు మాత్రం నష్టంలో తేడా ఏమీ ఉండదు. పోయేది ప్రజల సొమ్మే. మనం చేస్తున్న తప్పిదం ఏమిటంటే.. మనం కోరుకుంటున్న లక్ష్యాల్ని సాధించుకోవడానికి, తగిన వ్యవస్థల్ని నిర్మించుకోవడానికి కావలసిన సంస్కరణల కోసం ప్రయత్నించకపోవడం. మన దేశంలో గత ఏడు దశాబ్దాలుగా ప్రజల సమస్యలు మరింత పెరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ముసుగులో మన దేశంలో జరిగే ఎన్నికలు... ఒక తంతు మాత్రమే అని మనమంతా ఒప్పుకోక తప్పదు. అటు నేతలు, ఇటు ప్రజలు చెరోదిక్కున సమస్యను పెంచి పోషిస్తూ సంక్షోభం దిశగా వెళ్తున్నారు తప్ప, ఈ విష వలయాన్ని ఛేదించే పరిష్కారాల మీద దృష్టి పెట్టడం లేదు. పేదరికంలో ఉన్నవారు ఈ రాజకీయం ఇంతే, అవినీతిపరులైన నేతల నుంచి దక్కిందే చాలు అన్నట్టు ఓటును వృథా చేస్తున్నారు. ఈ రాజకీయం కుళ్లిపోయింది, ఎవరో దైవదూతలు వస్తే తప్ప మార్పు తేవడం కుదరదు అనుకునే చాలామంది ఆలోచనాపరులు, మధ్యతరగతి వారు ఎన్నికల ప్రక్రియ పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. అసలు ఈ వ్యవస్థే మంచిది కాదు, దీన్ని పూర్తిగా కూలదోసి మరో వ్యవస్థను తేవాలని మరికొందరు పిడివాదులు భావిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఉన్న వ్యవస్థను పూర్తిగా కూలదోసి, దాంతో సంబంధం లేకుండా కొత్త వ్యవస్థ వచ్చి విజయవంతమైన దాఖలాలు లేవు. కాబట్టి గతంలో మన వ్యవస్థలోని మంచిని కొనసాగిస్తూ వినియోగించుకుంటూనే, నూతన వ్యవస్థల నిర్మాణం చేసుకోవాలి. అందుకే ఇప్పుడు ఉన్న ఎన్నికల వ్యవస్థని ప్రక్షాళన చేయాలి. పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండాలంటే ఇప్పుడైనా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలూ కలిసి కొన్ని కఠిన నిర్ణయాలు, కొన్ని సంస్థాగత నిర్ణయాలు తీసుకోక తప్పదు. మొదటిది - సమర్థులు, నిజాయితీపరులైన అధికారులను ఎంపికచేసి, వారికి తగిన అధికారాలను, సిబ్బందిని ఇచ్చి వెన్నుతట్టి ప్రోత్సహించడం. రెండవది - నేరగాళ్ళను, ముఠా నాయకులను ఎన్నికలకు దూరంగా ఉంచడం.

# టెక్నాలజీ బంధాలను దూరం చేస్తోందా?

టెక్నాలజీ బంధాలను బలోపేతం చేస్తోందా, మనుషులను దూరం చేస్తోందా అనేది మిలియన్ డాలర్ ప్రశ్న. ఆధునిక టెక్నాలజీ ప్రపంచాన్ని అరచేతిలో పెట్టేస్తోంది. కానీ, మన చిన్న ప్రపంచాన్ని మాత్రం కొన్ని మైళ్ల దూరానికి తీసుకుపోతోంది. మునపటి తరానికి ప్రస్తుత తరానికి ఆలోచనలు, ఆచరణలో చాలా తేడా వుంది. దీనికి ప్రధాన కారణం టెక్నాలజీ అని చెప్పవచ్చు. తరానికి తరానికి మధ్య ఈ తేడా ఉండటం సహజమే కానీ. కానీ ఈ సహస్రాబ్ది జనరేషన్ స్పీడ్ మామూలుగా లేదు. పాతిక, ముప్పయ్ ఏళ్ల క్రితం మొబైల్ ఫోన్లు లేవు, స్కూలు, కాలేజీ నుంచి ఇంటికి వచ్చి అమ్మా నాన్నలతోనే గడిపేవారు. ఇప్పటిలా ఇంట్లో వేర్వేరు గదులు లేవు. హాల్‌లోనే చదువులు ఉండేవి. పిల్లలు రహస్యంగా ఏ పని చేయాలన్నా కష్టంగానే ఉండేది. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దవాళ్లు ఓ కంట కనిపెట్టేవారు. పిల్లలు తల్లిదండ్రుల మాటకు చాలా విలువ ఇచ్చేవాళ్లు. కానీ ఇప్పుడు, 13, 14 ఏళ్లకే పిల్లల చేతికి మొబైల్ ఫోన్ వస్తోంది. స్కూలులో పాఠాలు నేర్చుకోవడానికి, రీసెర్చ్‌కి మొబైల్ ఫోన్ లేకపోతే ఎలా అని అడగడంతో, తోటి పిల్లల దగ్గర ఎక్కడ తక్కువైపోతారో, చదువులో ఎక్కడ వెనకబడిపోతారో అనే భయంతో తల్లిదండ్రులు పిల్లల చేతిలో స్మార్ట్ ఫోన్ పెట్టక తప్పట్లేదు. మొబైల్ చేతిలోకొచ్చాక వాళ్ల స్నేహాలు ఎవరితో ఎలా ఉంటున్నాయో అంచనా వేయలేరు. సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆడపిల్లలను మోసం చేయడం, అపరిచితులతో స్నేహాలు, డేటింగ్ ఇవన్నీ మొబైల్ ఫోన్ల వల్ల పెరుగుతున్నాయి. టెక్నాలజీ చేతుల్లోకి రాగానే, ప్రపంచం చేతుల్లోకి వచ్చేసింది. గత తరంలో పిల్లలు తమకు తెలియని విషయాల గురించి పెద్దవాళ్లను ప్రశ్నలు అడిగేవారు. ఇప్పుడు గూగుల్ తల్లిని అడుగుతున్నారు. ఫోన్లు, టీవీలు పిల్లలకు ఫ్రెండ్స్‌గా మారిపోయాయి. ఇంటికి చుట్టాలు, స్నేహితులు వస్తే, వాళ్లతో గడపడానికి, కనీసం ఐదు నిమిషాలు పలకరించేందుకు కూడా ఈ తరం పిల్లలకు ఓపిక ఉండటం లేదు. అవతలి వ్యక్తులు మాట్లాడుతుంటే, వీళ్లు ఫోన్లు చూసుకుంటూ,



ఇంటికొచ్చిన వారి పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది పేరెంట్స్ పెంపకం తప్పో, టెక్నాలజీ తప్పో అర్థం కాని పరిస్థితి. ఇక, ఇంట్లో అందరూ కలిసి భోజనం చేసే సంస్కృతి ఎప్పుడో పోయింది. దీంతో, కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. డబ్బులు కావాలంటే మాత్రం ప్రేమగా ఓ ఐదు నిమిషాలు మాట్లాడతారు. ప్రతి బంధాన్నీ ఓ డీల్‌లా చూడటం అలవాటైపోయింది. మానవ సంబంధాలు యాంత్రికంగా మారిపోయాయి. అసాధారణ ప్రవర్తనను ఈ జనరేషన్ సాధారణం చేశారు. ఐతే, ఈ తరం వారు దీర్ఘ కాలంలో ఒత్తిడికి, అసహనానికి లోనయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్షణకాలపు ఆకర్షణలో ఏర్పడే పరిచయాలకు శాశ్వతత్వం ఉండదు. ఆన్‌లైన్ చాట్‌లు, కొన్ని రోజులు గడిపిన తర్వాత గొడవలు సాధారణం అయ్యాయి. సైబర్ సైకాలజీ, బిహేవియర్ అండ్ సోషల్ నెట్ వర్కింగ్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనంలో ఆన్‌లైన్‌లో కలిసిన జంటల సంబంధాలు ఆఫ్‌లైన్‌లో కలిసిన వారి కంటే భిన్నంగా ఎలా ఉంటాయనే అంశాలను పరిశీలించింది. ఈ అధ్యయనంలో ఆన్‌లైన్ డేటింగ్‌లో ఏర్పడే సంబంధాలు విఫలమవుతాయని, బలహీనంగా ఉంటాయని చెప్పడం తప్పు అని అధ్యయనకారులు పేర్కొన్నారు. నేటి యువత సంబంధాలను ఏర్పరచుకోవడంలో, నిర్వహించడంలో టెక్నాలజీ కీలకమైన మార్పులు తీసుకువచ్చింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫారాలు వాట్సాప్, సిగ్నల్ లాంటి మెసేజింగ్ అప్లికేషన్లు తక్షణ కనెక్టివిటీని అందిస్తున్నాయి. దూరంతో సంబంధం లేకుండా సులువుగా కమ్యూనికేట్ చేయడానికి, కొత్త స్నేహాలను ఏర్పరచుకోవడానికి సహాయపడుతున్నాయి. మరోవైపు ఈ కనెక్టివిటీని అధికంగా ఉపయోగించడం నిజమైన బంధాలకు ఆటంకంగా మారవచ్చు. ఒంటరితనం, అసంతృప్తికి కారణం కావచ్చు. మితిమీరిన స్క్రీన్ టైం వంటి అంశాలు ముఖాముఖి సంబంధాలను తగ్గిస్తాయి. దీనివల్ల సోషల్ స్కిల్స్, ఎమోషనల్ స్కిల్స్ మందగించవచ్చు. కాబట్టి, టెక్నాలజీని బ్యాలెన్స్‌గా వాడుకోవాలని యువత గుర్తించాలని అంటున్నారు సైకాలజిస్టులు.

## వైఎస్ జగన్ పుట్టినరోజు జరుపుకున్న తనకల్ మండల వైసీపీ నాయకులు



తనకల్లు డిసెంబర్ 21ప్రజా స్వేచ్ఛ
శ్రీ సత్య సాయి జిల్లా తనకల్లు మండలం వైసిపి నాయకులు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా తనకల్ మండల్ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు. 'మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు . మీకు చక్కటి ఆరోగ్యం, సుదీర్ఘ జీవితం ఉండాలని కోరుకుంటునారు తనకల్లు మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి గణేష్ రెడ్డి బావా జాన్ బిఎస్ నిజాం ప్రకాష్ తనకల్లు మండల నాయకులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా – ప్రజా స్వేచ్ఛ
ఈ నెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏడుపాయలలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25న రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ చర్చి సందర్శనతో పాటు ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.


## గణిత శాస్త్రంలో రాణిస్తే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు

-లహరి పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ రవిచందర్
-ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



రాయపర్తి,21డిసెంబర్, ప్రజా స్వేచ్ఛ
గణిత శాస్త్రంలో రాణిస్తే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు అందుతుందని లహరి పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ రవిచందర్ అన్నారు.ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ లో జాతీయ గణిత దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులు మాచర్ల చేతన్ శ్రీనివాస రామానుజన్ గా వేషధారణ వేసి గణిత బోధన చేశారు.అయేషామహేనే,రాజేశ్యం,అఖిత,నిధి, వరుణ్ కుమార్ ఖచ్చిత వర్గములుగా,నక్షత్ర, అక్షయ,దివ్య -భిన్న ముపాలుగా,వేశ్యర్య, సింధూజ,లాస్య-స్థానవిలువ పట్టికగా,తదితర విద్యార్థులు గుతాకార పుషాలుగా,సంసంఖ్యలు, చేసిసంఖ్యలుగా,అవరోహణ సంఖ్యలుగా, ఆరోహణ సంఖ్యలు చేశారు.గణితానికి సంబంధించిన అంశాలు అర్థమయ్యే విధంగా విద్యార్థినులు కృత్యాలు తయారు చేసి ప్రదర్శించారు.అనంతరం కరెస్పాండెంట్ రవిచందర్ మాట్లాడుతూ గణిత శాస్త్రంపై విద్యార్థులకు మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయనీ ఉమారాణి.ఉపాధ్యాయులు సజిత,స్వాతి,భాగ్యలక్ష్మి,స్రవంతి,అనురాధ, అన్నపూర్ణ,జ్యోతి, స్వర్ణలత,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం..!!







ప్రజా స్వేచ్ఛ
ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో.. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందుకు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు. దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ..చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



ఖిలావరంగల్, డిసెంబర్ 21,ప్రజా స్వేచ్ఛ
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ 137వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య హాజరై విద్యార్థులు తయారు చేసిన గణిత ఎగ్జిబిట్స్ ను ఉపాధ్యాయ బృందంతో కలిసి పరిశీలించారు. వారు తయారు చేసిన ఎగ్జిబిట్స్ గురించి విద్యార్థులు వారి అభిప్రాయాలను, అవి పనిచేసే విధానాన్ని చాలా చక్కగా వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పంచకం నర్సయ్య మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. చిన్నతనంలోనే రామానుజన్ గణిత శాస్త్రంలో త్రికోణమితి, సమీకరణాలు, సర్వ సమీకరణాలు, ఇన్ఫినిటీస్, ఆల్జీబ్రా, జామెట్రీ లాంటి క్లిష్టమైన గణిత సూత్రాలను అవలీలగా, సులభమైన రీతిలో తెలిపి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకున్న మేధావి అని అన్నారు. విద్యార్థులు గణిత మెలుకువలను తెలుసుకొని గణిత శాస్త్రంలో పట్టు సాధించాలని సూచించారు. ఎగ్జిబిట్స్ తయారుచేసిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన గణిత ఉపాధ్యాయురాలు కె దివ్యశ్రీని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు ఎ నర్మద, కె దివ్య శ్రీ, యాస్మీన్, కె రజిత, ఎ సుష్మిత, సిమ్రాన్, స్పందన, జె స్వప్న, ఆఫ్రీన్, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే గణితం పై పట్టు సాధించాలి

-కాకతీయ స్కూల్ ఛైర్మెన్ గొడిశాల శ్రీనివాస్
-ఘనంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట ప్రతినిధి, 21డిసెంబర్, ప్రజా స్వేచ్ఛ
విద్యార్థులు పాఠశాల దశ నుండే గణితం పై పట్టు సాధించాలని కాకతీయ స్కూల్ ఛైర్మెన్ గొడిశాల శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ స్కూల్ లో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ గొడిశాల శ్రీనివాస్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు.డిసెంబర్ 22 న ఆయన జన్మదినం సందర్భంగా శనివారం రోజున ముందస్తు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్ లో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన రామానుజన్ పన్నెండేళ్ల వయసులోనే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

-ఎస్సి ఎస్టీ కేసు పెట్టాలి
-మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి
-సిపిఐ రామకృష్ణ డిమాండ్




ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 21 శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)

రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరవ్యాఖ్యలపై తక్షణమే ఆయనను బర్తరఫ్ చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని సిపిఐ డిహెచ్పిఎస్ ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు అమిత్ షా ఖబడ్దార్ సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందన్నారు భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని బర్తరఫ్ చేయాలన్నారు భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు మిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా విద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి. కే వెంకటస్వామి. సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. కే సుధాకర్. కే ఖాసీం. ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్. కే శివకుమార్. వరలక్ష్మి మహిళా సమైక్య గోపి ప్రజానాట్యమండలి. బి నారాయణ. చక్రవర్తి కి నితీష్.

## బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడుగా మేడబోయిన సంజీవ



ఘట్కేసర్ డిసెంబర్ 21 ప్రజా స్వేచ్ఛ

మేడ్చల్ జిల్లా,బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఘట్కేసర్ మండల అధ్యక్షుడుగా మేడబోయిన సంజీవ ని ఎన్నిక చేసినట్టుగా నియామక పత్రం ని సంజీవ కు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఘట్కేసర్ బీసీ వెల్ఫేర్ అధ్యక్షులుగా నియమించిన బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఘట్కేసర్ మండల బిసి ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ అధ్యక్షుడు బాలరాజు యాదవ్,లంబ సత్యనారాయణ,శివ యాదవ్ మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## కళ్ళకు గంతలతో గణిత అవధానం



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి పెబ్బేరు డిసెంబరు 21

పెబ్బేర్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు శ్రీనివాస రామానుజన్ జయంతి మరియు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించరు.హార్ట్ఫుల్నెస్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో రిలాక్సేషన్ ప్రక్రియ మరియు గణిత అవధాన ప్రక్రియలో భాగంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ అనంతప్ప చే గణిత అవధానం100 సంఖ్యల పేర్లు కళ్ళ గంతలు కట్టుకొని చెప్పడం జరిగింది. మాయా కూడిక, మాయా చదరం, తేదీ,వారం మొదలగు ప్రక్రియలు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ విష్ణువర్ధన్ రావు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సదస్సుకు బయలుదేరిన ఉద్యమకారులు




ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 21 వలిగొండ (ప్రతినిధి)

వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగే సదస్సుకు ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఆధ్వర్యంలో ఉద్యమకారులు పిర్ల బతుకమ్మలు బోనాలతో ప్రదర్శనగా బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా స్వేచ్ఛడిసెంబర్ 21 గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ రామకృష్ణాపురంలోని సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తారక జగదీశ్వర్ గుప్తా స్వగృహం వద్ద వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి స్వీట్స్ పంపిణీ మరియు అన్నదానం చేశారు ఈ సందర్భంగా జగదీశ్వర్ గుప్తా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి జనరంజక పాలన అందించారని కొనియాడారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సుంకరి రమేష్ రవి చంద్రారెడ్డి కల్పనా దేవి సుధారాణి రమాదేవి, వైయస్ జగన్ అభిమానులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇస్లామీయ ధార్మిక, ఆధ్యాత్మిక రంగంలో జర్నలిస్ట్ ఎండి రఫీ సేవలు అభినందనీయం

-జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ఆధ్యాత్మిక ధార్మిక పండితుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 21 కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, శనివారం నగరంలోని హుస్సేనీపురాలోని మదర్సా ఇస్లాహిల్ బనాత్ లో మజ్లీస్ తహాఫుజ్ ఖత్మే నబువత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామీయా ధార్మిక పండితుడు, మౌలాన, ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియొద్దీన్, కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ...ఎండి రఫీ జర్నలిజం రంగంలో మాత్రమే కాకుండా ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని,ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని,చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.సన్మానించిన వారిలో ఉపాధ్యక్షుడు అహ్మద్ హిఫ్జి,ప్రధాన కార్యదర్శి కలీమ్ షరీఫ్,సభ్యులు అబ్దుల్ రాఫె, హాఫీజ్ అబ్దుల్ హమీద్, ఆమెర్ షూజ మస్జిద్ ఇమాం ముఫ్తి మునేబ్ తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ ని కలిసిన హాథిరాం బావాజీ పరిరక్షణ కమిటీ సభ్యులు



ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 21 తెనాలి ప్రతినిధి

జనసేన పార్టీ నాయకులు ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరాలు,ఆహారం & వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ ని కలిసిన హాథిరాం బావాజి పరిరక్షణ కమిటీ సభ్యులు హాథిరామ్ మట్ ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి వినతి పత్రం వినతి పత్రం ఇచ్చిన అశోక్ రాథోడ్ లక్ పతి నాయక్ ముఖ భూక్య శివా నాయక్ కేతావత్ బాబు రామ్ నాయక్ నేనావత్ శివ నాయక్ లచ్చు మహారాజ్ తరుణ్ మహారాజ్ వివిధ బంజర నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల హాథిరాం మహారాజ్ మట్ కు ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని హాథిరాం బావోజి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తెనాలిలోని జనసేన కార్యాలయంలో మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించి ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్రం కోసం పోరాడి... రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు అవమానమా ,,,?

-అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమీత్ షా ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి
-సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా స్వేచ్ఛ డిసెంబర్ 21 రామన్నపేట ప్రతినిధి




రాజ్యసభలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీసిన హోమ్ మంత్రి అమీత్ షాను మంత్రివర్గం నుండి బర్త్ రఫ్ చేసి అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమీత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బి.ఆర్ అంబేద్కర్ ను రాజ్యసభ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడం భారత దేశ ప్రతిష్టను దెబ్బతీయటమే అన్నారు.బీజేపీ మనువాద సిద్ధాంతం,అంబేద్కర్ వ్యతిరేకత పార్లమెంట్లో ప్రదర్శించారన్నారు. అంబేద్కర్ సిద్ధాంతం అర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకం అన్నారు. అంబేద్కర్ ను దేశమే కాదు ప్రపంచమే తలుస్తుందని అన్నారు.అమీత్ షా తన రాజ్యాంగ వ్యతిరేకతను చాటుకున్నారాని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గూరి అంజయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు,గొరిగే సోములు,గన్నేబోయిన విజయభాస్కర్,నాగటి ఉపేందర్,టౌన్ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,బావండ్లపల్లి సత్యం,పుట్టల ఉదయ్ కుమార్,శాంగొండ రామచంద్రం,రాసాల రమేష్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## యాక్టివా 2025 వెర్షన్

### -గరిష్ఠ ధర రూ.94,422



ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హెూండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా..2025 ఏడాదికిగాను సరికొత్త యాక్టివాను పరిచయం చేసింది. రెండు రకాల్లో లభించనున్న ఈ యాక్టివా స్కూటర్ రూ.94,422, రూ.97,146 ధరతో లభించనున్నాయి. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. అడ్వాన్స్ ఫీచర్స్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీ, నావిగేషన్, యూఎస్‌బీ టైప్-సీ చార్జింగ్ పోర్ట్ కూడా ఉన్నది. 123.92 సీసీ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సింగిల్-సిలిండర్‌తో తయారు చేసింది. ఈ సందర్భంగా హెూండా మోటర్‌సైకిల్ ఎండీ, సీఈవో త్సుత్సుము ఒటానీ మాట్లాడుతూ..వినియోగదారులు అభిరుచికి తగ్గట్టుగా యాక్టివా అప్‌డేటెడ్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు

## నిసాన్- హెూండా జట్టు..
## వాహనాల తయారీలో పరస్పర సహకారం..

ప్రముఖ జపాన్ కార్ల తయారీ సంస్థలు హెూండా, నిసాన్ భాగస్వామ్యం దిశగా అడుగులేస్తున్నాయి. ఒక సంస్థ ఫ్యాక్టరీలో మరొక సంస్థ కార్లను ఉత్పత్తి చేసే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నాయని జపాన్ వార్తా సంస్థ క్యోడో శనివారం తెలిపింది. తద్వారా రెండు సంస్థల విలీనం అవకాశం ఉందని పేర్కొంది. ఇందులో భాగంగా నిస్సాన్ కంపెనీకి తన హైబ్రీడ్ వాహనాలను సరఫరా చేయనున్నదని సమాచారం.హెూండా కార్ల తయారీ సంస్థ జపాన్ లోనే రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ. విలీనం జరిగితే హెూండా తర్వాత నిస్సాన్ కార్ల తయారీ సంస్థ ప్రపంచంలోనే అతి పెద్ద మూడో సంస్థగా నిలుస్తుంది. ఏటా టయోటా, ఫోక్స్ వ్యాగన్ కార్ల తయారీ సంస్థలు 74 లక్షల కార్లు విక్రయిస్తున్నాయి. తర్వాతీ స్థానంలో నిసాన్



నిలుస్తుంది. గత మార్చిలో ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధిలో సహకరించుకోవాలని రెండు సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. కానీ, ఇటీవలి కాలంలో నిసాన్ ఆర్థిక, వ్యూహాత్మక సమస్యల్లో చిక్కుకున్నది. నిసాన్, మిత్సుబిషి మోటార్స్ కలిసి తమ శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలని, పరస్పరం సహకారంతో ముందుకెళ్లాలని భావించామని, దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని హెూండా అధికార ప్రతినిధి పేర్కొన్నారు. హెూండాతో విలీనంపై స్పందించే విషయమై నిసాన్ నిరాకరించింది. మిత్సుబిషి మోటార్స్ లో నిసాన్ ప్రధాన వాటాదారు. బ్రిటన్ లోని నిసాన్ కార్ల ఫ్యాక్టరీని హెూండా ఉపయోగించుకోనున్నదని తెలుస్తున్నది.

## జియో నుంచి అద్భుతమైన రీఛార్జ్ ప్లాన్..

### 3 నెలల వ్యాలిడిటీ?

జియో కొత్త ప్లాన్‌లను తీసుకొచ్చింది. దీని కారణంగా వినియోగదారులు చాలా ప్రయోజనాలను పొందుతారు. ఈ అలాంటి కొన్ని ప్లాన్‌ల గురించి తెలుసుకుందాం. అలాగే, మీరు ఈ ప్లాన్‌ల నుండి ఎలా ప్రయోజనం పొందవచ్చో తెలుసుకుందాం. జియో ఈ ఏడాది రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచింది. చాలా మంది వినియోగదారులు జియోను విడిచిపెట్టడానికి ఇదే కారణం. కానీ ఇప్పుడు వినియోగదారులు చాలా ఇష్టపడే కొన్ని ప్లాన్‌లను తిరిగి తీసుకురావాలని ఆలోచిస్తున్నారు.

**జియో 899 రీఛార్జ్ ప్లాన్**

జియో రూ. 899 రీఛార్జ్ ప్లాన్‌లో వినియోగదారులు 90 రోజుల వాలిడిటీని పొందుతారు. ఇందులో చాలా ఫీచర్లు ఉన్నాయి. యూజర్లకు 90 రోజుల వాలిడిటీ ఇస్తోంది. దీనితో పాటు, ఉచిత అన్‌లిమిటెడ్ కాల్స్,




వినియోగదారులకు రోజూ 100 SMS ల సౌకర్యం. వినియోగదారులు హై-స్పీడ్ 2 GB రోజువారీ డేటాను కూడా పొందుతారు. దీని ప్రకారం, వినియోగదారులు మొత్తం 180 GB డేటాను పొందుతారు. జియో నుండి వినియోగదారులు 20 అదనపు డేటాను పొందుతున్నారు. ఇందులో వినియోగదారులు మొత్తం 200 GB డేటాను పొందుతున్నారు.

**వినోదం, క్లౌడ్ స్టోరేజీ ప్యాక్**

సబ్‌స్క్రైబర్‌లకు జియో ఎంటర్‌టైన్‌మెంట్ యాప్, సర్వీస్ అందిస్తుంది. ఇందులో జియో సినిమా, జియో టీవీ, జియో క్లౌడ్ యాక్సెస్ అందుబాటులో ఉంది. లైవ్ టీవీ ఛానెల్‌లు, కంటెంట్ టీవీలో అందుబాటులో ఉండగా క్లౌడ్‌లో స్టోరేజ్ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది. మీరు సినిమాల్లో సినిమాలు, వెబ్ సిరీస్‌లు, షోలను చూడవచ్చు.

**ఏ వినియోగదారులకు ఇది మొదటి ఆప్షన్**

తక్కువ ధరలో గొప్ప ప్లాన్ కోసం వెతుకుతున్న వినియోగదారులు దానిని తమ జాబితాలో చేర్చవచ్చు. ఎందుకంటే రూ. 900 కంటే తక్కువకే మీకు కాలింగ్, డేటా, కంటెంట్‌కు యాక్సెస్ ఉంటుంది. వినియోగదారులకు ఇది చాలా మంచి ఎంపికగా ఉంటుంది.

## చాంపియన్స్ ట్రోఫీ సన్నాహాలు..
## పాక్‌కు ప్రత్యేక బృందాన్ని పంపిన ఐసీసీ


వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది పాక్ వేదికగా జరుగనున్నది. ఈ టోర్నీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు అంగీకారం తెలిపింది. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు టీమ్‌ని పంపింది. అదే సమయంలో జనవరిలో జరుగనున్న ముక్కోణపు సిరీస్‌కు ముందు భద్రత, ఇతర ఏర్పాట్లను సమీక్షించేందుకు న్యూజిలాండ్ క్రికెట్ సైతం పాక్‌కు ఓ స్పెషల్ టీమ్‌ని పంపింది. పాకిస్తాన్‌తో పాటు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు ముక్కోణపు సిరీస్‌లో పాల్గొననున్నాయి. భద్రతా నిపుణుడు రెగ్ డికాసన్, న్యూజిలాండ్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రతినిధి బ్రాడ్ రోడెన్ న్యూజిలాండ్ జట్టులో ఉన్నారు. వారంతా కరాచీ, లాహెూర్‌లో భద్రతా ఏర్పాట్లతో పాటు ఇతర సన్నాహకాలను సమీక్షించనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచులన్నీ తటస్థ వేదికల్లో జరుగుతాయని ఐసీసీ ప్రకటించిన విషయం తెలిసిందే.ఫిబ్రవరిలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్య హెూదాలో పాక్‌తో పాటు యూఏఈలో భారత్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ మేరకు ఐసీసీ, పీసీబీ




ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెప్పిన పీసీబీ.. 2024 నుంచి 2027 వరకు జరిగే టోర్నీల్లో తాము కూడా భారత్‌లో పర్యటించమంటూ స్పష్టం చేయడంతో తటస్థ వేదికలపై నిర్వహణకు బీసీసీఐ సైతం అంగీకరించింది. ఈ క్రమంలో సన్నాహాలను సమీక్షించేందుకు ఐసీసీ పాక్‌కు ఒక బృందాన్ని పంపింది. ఐసీసీ బృందం లాహెూర్, రావల్పిండికి వెళ్లే ముందు కరాచీలోని నేషనల్ స్టేడియాన్ని సందర్శించింది. ఏదైనా పెద్ద టోర్నమెంట్‌కు ఐసీసీ బృందాలను పంపుతాయని ఓ పీసీబీ అధికారి పేర్కొన్నారు. ఐసీసీతో పాటు న్యూజిలాండ్ జట్టు కరాచీ, లాహెూర్, రావల్పిండిలోని స్టేడియం మరమ్మతు, పునరుద్ధరణ పనులపై సమీక్షించాయి. అయితే, చాంపియన్స్ ట్రోఫీ నేపథ్యంలో స్టేడియాలను సిద్ధం చేసేందుకు పీసీబీ రూ.12 బిలియన్స్‌ని ఖర్చు

## కోహ్లీ రెస్టారెంట్‌కు నోటీసులు

టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డాడు. ఫైర్ సేఫ్టీ విషయంలో సదరుశాఖ నుంచి ఎన్‌వోసీ లేని కారణంగా బెంగళూరు బృహత్ మహానగర పాలికె(బీబీఎమ్‌పీ) కోహ్లీకి చెందిన 'వన్8 కమ్యూన్' రెస్టారెంట్‌కు నోటీసులు జారీ చేసింది.ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని బీబీఎమ్‌పీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. నోటీసులకు రెస్టారెంట్ యాజమాన్యం నుంచి ప్రతిస్పందన రాలేదని, ఏడు రోజుల్లోగా రాకపోతే లీగల్ యాక్షన్ తీసుకంటామని బీబీఎమ్‌పీ అధికారులు పేర్కొన్నారు. చిన్నస్వామి స్టేడియం సమీపంలో ఆరో అంతస్తులో కోహ్లీ రెస్టారెంట్ నడుస్తున్నది.



# స్పోర్ట్స్

## బీసీసీఐకి శ్రేయాస్ అయ్యర్ క్లియర్ మెసేజ్..

### 50 బంతుల్లో 10 సిక్సర్‌లతో సెంచరీ



ఈ ఏడాది ప్రారంభంలో సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తనను తొలగించిన బీసీసీఐ కి శ్రేయాస్ అయ్యర్ ఓ క్లియర్ మెసేజ్ ఇచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ లో అద్భుత సెంచరీ ద్వారా ఈ మెసేజ్ పంపాడు. ముంబై జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన అయ్యర్.. కేవలం 50 బంతుల్లో సెంచరీ బాది తన జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపాడు. గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని నరేంద్రమోదీ స్టేడియం లో కర్ణాటక జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అయ్యర్ ఈ ఘనత సాధించాడు.కర్ణాటకతో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబైకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఏడు పరుగుల వద్ద వికెట్ పడింది. అయితే రెండో వికెట్‌కు ఆయుష్ మాత్రే (78), హార్దిక్ తమోర్ (84) 141 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ముంబైకి బలమైన పునాది వేశారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (114).. శివమ్ దూబే (63) తో కలిసి 148 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. దూబే 36 బంతుల్లో ఐదు సిక్సులు, ఐదు ఫోర్‌లతో 63 పరుగులు చేయగా, అయ్యర్ 55 బంతుల్లో 10 సిక్సర్‌లతో 114 పరుగుల రాబట్టాడు. 50 బంతులకే సెంచరీ పూర్తిచేశాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు అయ్యర్ అద్భుత ప్రదర్శన బీసీసీఐకి క్లియర్ మెసేజ్‌గా చెప్పవచ్చు. సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో తనకు చోటు కల్పించాలని బీసీసీఐకి అయ్యర్ స్పష్టంగా సందేశం పంపినట్లయ్యింది. ఇదిలావుంటే ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో పంజాబ్ కింగ్స్ ఎలెవన్ ఫ్రాంచైజీ శ్రేయాస్ అయ్యర్‌ను రూ.26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది.

